విజయదశమి విజయాలు చేకూర్చాలి

రాజకీయ పరిజ్ఞానంలేని 'చింతలపల్లి'

● దేవనికుమార్ విమర్శ

విలేకరులతో మాట్లాడుతున్న దేవనికుమార్

కొల్లాపూర్, అక్టోబర్ 24 : రాజకీయంగా ఒక స్పష్టత లేకుండా ప్రతీ సారి ఎన్నికల్లో తన అనుచరవర్గాన్ని గందరగోళానికి గురిచేస్తున్న కాంగ్రెస్ టికెట్ ఆశించి భంగపడిన జగదీశ్వర్‌రావుకు నిజంగా రాజకీయ పరిజ్ఞానం లేదని తెలంగాణ మాదిగ దండోరా జిల్లా అధ్యక్షుడు దేవని కుమార్ మాదిగ విమర్శించారు. ఈమారు టికెట్ తనకే అంటూ ఇండ్లలో ఉన్న వారిని రాజకీయం బయటికి లాగి, పిల్లికి గంటకట్టి వదిలేసినట్టుగా జగదీశ్వర్‌రావు తీరు ఉందని ఆయన ఎద్దేవా చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తనకు టికెట్ రాలేదని తీవ్ర అసంతృప్తికి గురై ఈనెల 16వ తేదీన ముష్టిపల్లిలో తన ఫాంహౌస్‌లో సమావేశం పెట్టిన జగదీశ్వర్‌రావు తాను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తానని అనుచరవర్గం ముందు ఢాంబికాలు పలికి, ఆ తరువాత ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుంచి బీ ఫాం తెచ్చుకొని కాంగ్రెస్ అధిష్టానం పైన, జూపల్లి పైన తీవ్రస్థాయిలో విమర్శలు చేశారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్‌కు రాజీనామా చేయడం, ఆ తరువాత ఆ మరుసటి రోజే అదే పార్టీలోకి వెళ్లి కండువా కప్పుకోవడం నీ చేతగానితనానికి నిదర్శనమని ఆయన విమర్శించారు. తీరా జూపల్లితో చర్చలు జరిగాక సంతృప్తి చెందడం నీకు తగునా అని ఆయన చింతలపల్లిని ప్రశ్నించారు. నీ స్వార్థ రాజకీయం కోసం యువత జీవితాలతో ఆడుకుంటూ జూపల్లితో జతకట్టడం ఎంత వరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు.

మృతదేహానికి ఎమ్మెల్యే నివాళి

కొల్లాపూర్, అక్టోబర్ 24 : పట్టణంలోని 12వ వార్డులో అనారోగ్యంతో మంగళవారం మృతి చెందిన మంగళి ఈదన్న మృతదేహం పై ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. ఈదన్న మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని ఇంటికి చేరుకొని బాధిత కుటుంబీకులను ఆయన పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట మాజీ ఎంపీటీసీ బాలస్వామియాదవ్, బీఆర్ఎస్ నాయకులు చంద్రశేఖరాచారి, ఎల్లాగౌడ్ తదితరులున్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

కోడేరు అక్టోబర్ 24 : మండల కేంద్రానికి చెందిన బాలస్వామి(36) మంగళవారం ఉదయం అకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రఘువర్ధన్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం డీఎల్ఆర్ ట్రస్టు ద్వారా రూ. 5వేల నగదును అందజేశారు. అదేవిధంగా రామకృష్ణ కుటుంబాన్ని పరామర్శించి తనవంతు సహాయంగా రూ.7వేల నగదును అందజేశారు. కార్యక్రమంలో లిటిల్ సోల్జర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బెల్ట్‌దుకాణంపై దాడుల్లో మద్యం స్వాధీనం

తిమ్మాజిపేట, అక్టోబర్ 22 : మండలంలోని మరికల్‌లో బెల్ట్ దుకాణంపై దాడి చేసి మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై భాస్కర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం సాయంత్రం అనుమతులు లేకుండా మద్యం విక్రహిస్తున్న బెల్ట్ దుకాణంపై దాడి చేసి 7.7 లీటర్ల లిక్కర్ స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

పార్థివదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే

చిన్నంబావి, అక్టోబర్ 24 : ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌డ్డి వ్యక్తిగత కార్యదర్శి దొడ్ల కిరణ్‌కుమార్‌రెడ్డి తండ్రి అనారోగ్యంతో బాధపడుతు మరణించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బీరం మంగళవారం కొప్పునూరులో వారిఇంటికి వెళ్లి జనార్దన్‌రెడ్డి పార్థివదేహానికి నివాళులర్పించారు కార్యక్రమంలో అభిలాష్‌రావు, ఎంపీపీ సోమేశ్వరమ్మ జెడ్పీటీసీ వెంకట్రామమ్మ, సింగిల్ విండో చైర్మన్ నరసింహారెడ్డి ఉన్నారు.

అంబులెన్స్‌లో సుఖప్రసవం

పాన్‌గల్, అక్టోబర్ : మండలంలోని బుసిరెడ్డిపల్లికి చెందిన గర్భిణీ మౌనిక మంగళవారం అంబులెన్స్‌లో సుఖప్రసవం అయినట్లు డాక్టర్ చిరంజీవి తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ మౌనిక మహిళ ప్రవసంకోసం 108 అంబులెన్స్ కోసం సమాచారం ఇవ్వగా వైద్య సిబ్బంది బుసిరెడ్డిపల్లి గ్రామంనుంచి వనపర్తి జిల్లాలోని మాతాశిశు సంరక్షణ కేంద్రానికి తరలించారు. ఈ క్రమంలో మౌనిక నొప్పులు అధికం కావడంతో దావాజీపల్లి గ్రామశివారులో వాహనాన్ని పక్కకు ఆపి టెక్నీషన్ విష్ణు సుఖప్రసవం చేశారు. ఆమె మగ శిశువుకు జన్మనిచ్చింది. కార్యక్రమంలో పైలట్ రవికుమార్ ఉన్నారు.

● ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

కొల్లాపూర్, అక్టోబర్ 24 : ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతోనూ, విజయదశమి అందరికి విజయాలు చేకూర్చాలని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి దుర్గామాతను వేడుకున్నారు. దసరా సందర్భంగా సోమవారం రాత్రి పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరాలయంలో, పాతజైల్‌ఖానా వద్ద, వరిదేల శమీవృక్షాల వద్ద, సింగవట్నంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాతకు ఎమ్మెల్యే బీరం, విజయమ్మ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వారిని శాలువాలు కప్పి సన్మానించారు. పట్టణంలో శమీవృక్షాల వద్ద పూజల కోసం తన ఇంటి నుంచి పాత జైలుఖానా వరకు, అక్కడి నుంచి వరిదేల శమీవృక్షం వరకు ఎమ్మెల్యే బీరం కాలినడకన బయలుదేరగా వందలాది మంది గులాబీశ్రేణులు భారీ ర్యాలీగా తరలివెళ్లి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీరం మాట్లాడుతూ పాత జైలుఖానవద్దనున్న శమీవృక్ష అభివృద్ధికి రూ.10 లక్ష లు మంజూరు చేసినట్లు చెప్పారు. అలాగే వరిదేల శమీవృక్షం ఆవరణలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.20లక్షల నిధులను మంజూరు చేస్తామన్నారు. హిందువుల ముఖ్యమైన పండుగలలో దసరా ఒక్కటని, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక దసరా పండుగ జరుపుకొంటారని ఆయన పేర్కొన్నారు.. అనంత రం శమీ ఆకును పెద్దలకు, శ్రేయోభిలాషులకు పంచి వారి ఆశీర్వాదాలను ఎమ్మెల్యే తీసుకున్నారు. ఈయన వెంటా బీ ఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

కొల్లాపూర్ వరిదేలలో శమీవృక్షం దుర్గామాతను పూజిస్తున్న ఎమ్మెల్యే బీరం,సతీమణి విజయమ్మ

కోడేరులో శమీ వృక్షం వద్ద పూజలు చేస్తున్న దృశ్యం

ఘనంగా సద్దుల బతుకమ్మ

చారకొండ, అక్టోబర్ 24 : మండలంలోని మర్రిపల్లిలో సద్దుల బతుకమ్మను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిఏడాది ఆనవాయితీ ప్రకారం పండుగ తర్వాత నిర్వహించే సద్దుల బతుకమ్మ వేడుకలను మహిళలు ఆనందోత్సవాలతో నిర్వహించారు. అనంతరం సమీపంలో ఉన్న చెరువులో బతుకమ్మ నిమజ్జనం చేశారు.

ట్రాక్టర్ పోటీల్లో నగదు అందజేత

కొల్లాపూర్, అక్టోబర్ 24 : మండలంలోని నార్లాపూర్ గ్రామంలో విజయ దశమి పండుగ సందర్భంగా ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో సర్పంచ్ చిట్టెమ్మవెంకటయ్య, ఎంపీటీసీ పాండునాయక్ ఆధ్వర్యంలో మంగళవారం గ్రామంలో ట్రాక్టర్ రివర్స్ పోటీలు నిర్వహించారు. అనంతరం గెలుపొందిన విజేతలకు బీఆర్ఎస్ నాయకుడు వెంకటయ్య నగదు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మణ్యంరెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, గుర్రపుస్వామి, గుర్రపుశీవుడు తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లిలో..

పెద్దకొత్తపల్లి, అక్టోబర్ 24 : మండలంలోని పెద్దకార్పాముల, పెద్దకొత్తపల్లి, కల్వకోల్, సాతాపూర్, చంద్రకల్, ముష్టిపల్లి, వెన్నచర్ల, మరికల్, జొన్నలబొగడ తదితర గ్రామాల్లో విజయదశమిని ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఆలయ వద్ధ ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామంలోని శమీ వృక్షం వద్ద పూజలు నిర్వహించారు. అనంతరం ప్రజలు ప్రజాప్రతినిధులు విజయదశమి శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. పెద్దకార్పాముల, పెద్దకొత్తపల్లి, సాతాపూర్, కల్వకోల్, చంద్రకల్, మరికల్, వెనచర్ల, బాచారం తదితర గ్రామాల్లో ఘనంగా బతుకమ్మ వేడుకలను నిర్వహించారు.

కోడేరులో..

కోడేరు, అక్టోబర్ 24 : విజయదశమి వేడుకలను సోమవారం మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. ఆయా గ్రామాల్లో సాయంత్రం ఆలయాల్లో శమీ వృక్షం వద్దకు చేరుకొని అక్కడ ప్రత్యేక పూజలు చేశారు. ఉమామహేశ్వరస్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన జమివృక్షం వద్ద భక్తులు శమీ పూజలు చేశారు. కార్యక్రమాల్లో సర్పంచ్ వెంకటస్వామి పాల్గొన్నారు.

పాన్‌గల్‌లో..

పాన్‌గల్, అక్టోబర్ 24 : మండల కేంద్రంతో పాటు కేతేపల్లి, రేమద్దుల, అన్నారం, తండా తదితర గ్రామాల్లో ప్రజలు దసరా సంబురాలు సోమవారం ఉత్సాహంగా జరుపుకొన్నారు. వారం రోజులుగా బతుకమ్మ, దేవీశరన్నవ రాత్రి ఉత్సవాలు పెద్దఎత్తున ఉత్సవాలు జరుపుకోగా ఆదివారం సద్దుల బతుకమ్మ, సోమవారం దేవీశరన్నవ ఉత్సవాలు ముగిశాయి.

గంగమ్మ ఒడికి చేరిన అమ్మవారు..

చిన్నంబావి,అక్టోబర్ 24 : దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా దుర్గాదేవవీఅమ్మవారు నవరాత్రులు పూజలందుకొని సోమవారం గంగమ్మ ఒడికి చేరుకున్నారు. తొమ్మిది రోజుల పాటు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చి పూజలందుకున్నారు. చిన్నంబావి, వీపనగండ్ల మండల కేంద్రాలతో పాటు మండలాల్లోని గ్రామాలలో ఆలయాలు, మండపాలలో కొలువుదీరిన అమ్మవారికి నిర్వహకులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో గంగమ్మ ఒడికి చేర్చారు. అదేవిదంగా మండలాల ప్రజలు దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకున్నారు.

కొల్లాపూర్‌లో ర్యాలీలో పాల్గొన్న ప్రజలు

కొల్లాపూర్: విజేతలకు నగదును ప్రదానం వెంకటయ్య

పెద్దకొత్తపల్లి: ముష్టిపల్లిలో శమీవృక్షంవద్ద పూజలు..

పెద్దకొత్తపల్లిలో బతుకమ్మలో పాల్గొన్న మహిళలు

చారకొండ : మర్రిపల్లిలో బతుకమ్మను తీసుకెళ్తున్న మహిళలు

పాన్‌గల్ : కేతేపల్లిలో శమీచెట్టు వద్ద పూజలు చేస్తున్న ప్రజలు